“ఒక విశ్వాసి తన ధర్మం యొక్క విశాలత్వములోనే (అంటే స్వేచ్ఛగా) ఉంటాడు, అతడు అధర్మంగా (చట్టవిరుద్ధంగా) ఎవరి రక్తమైనా చిందించనంతవరకు.”

అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ (రదియల్లాహు అన్హుమా) ఉల్లేఖన: “రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా పలికినారు: “ఒక విశ్వాసి తన ధర్మం యొక్క విశాలత్వములోనే (అంటే స్వేచ్ఛగా) ఉంటాడు, అతడు అధర్మంగా (చట్టవిరుద్ధంగా) ఎవరి రక్తమైనా చిందించనంతవరకు.”
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ నమోదు చేసినారు:]

ఈ హదీథులో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేస్తున్నారు: ఒక విశ్వాసి తన సత్కార్యాల విశాలతలో, అల్లాహ్ కరుణ, మన్నింపు మరియు ఆయన క్షమాభిక్ష కొరకు ఆశతో ఉంటాడు; షరియత్ అనుమతించే ఏ కారణమూ లేకుండా అతడు చట్టవిరుద్ధంగా ఒకరిని చంపనంత వరకు. అలా చంపడం ‘కబాయిర్’లలో (ఘోరమైన పాపములలో) ఒకటి. తద్వారా అతని కర్మలు కుంచించుకుపోతాయి, ఎందుకంటే అవి ఘోరమైన పాపం మరియు హత్య అపరాధానికి పరిహారం కాలేవు.

http://sunnah.global/hadeeth/te/show/66203